

"ఇదేం బియ్యో మిల్లాగున్నయ్? కంట్రోలు సాపుకాడ లోవని నూరయిగోరింట తెస్తినంటివికా, పిల్లా!" భార్య పద్దాలు తెచ్చిన బియ్యం మిణుకు మిణుకు మంటున్న దీపంవెలుగులో చూస్తూ అడిగాడు వీరాస్వామి

"కొంపలంట తిరగనేక కాళ్లడిపోయి సివర కొమారాజుకాడ బతిమిలాడి తెచ్చేను నీకా డాపద్ద మాడితేగోని రోజెల్లమార దేటి?—అయేం ఊసులు మావా!" - చిరుకోపం ప్రదర్శిస్తూ తాను తీసుకవచ్చిన బియ్యం కొలచి—

"గోరం! - యిదేం గోరం! - బిల్లకుడుంనా రూపాయి సేతు తేయించిగొని మూడు తవ్వ లనిచ్చేడు, పెద్ద మారాజు! సోలె డెలి తయాయేటి మావా?" - తెల్లబోయి భర్తముఖంలో చూస్తూ అన్నది పద్దాలు

"సే నూత్తానుండు-" అంటూ కూర్చున్న చోటునుంచి లేచివెళ్లి తను కొలిచిచూశాడు వీరాస్వామి

ఎన్నిసార్లు క్రిందా మీదా తలక్రిందులు పడి చూసినా రెండు తవ్వల సోలెడే వచ్చాయి మేలు రక మేమోనని అనుమానించి దీపం దగ్గరగా వెళ్లి పరీక్షించాడు

బియ్యంనిండుగా వడ్లూ రాళ్లూ రప్పలూ కలిసి నానా పాడుగాను కనిపించేసరికి దహించుకుపోతున్న ఆకలి సంగతి మరచిపోయాడు పద్దాలు అశ్రద్ధతో అల్లాంటి బియ్యం తెచ్చి వుండాలనుకుని—

"యింత కంగాలీ బియ్యాం తేడానికి నీ కల్లుగాని పోనా యేటి పిల్లా?" అంటూ గర్జించాడు

మధ్యాహ్నంనుంచీ తిరిగి తిరిగి కాళ్లావేళ్లా పడి ప్రాధేయపడి వేడుకుంటే రాత్రి ఎనిమిదింటికి దయ తలచి యిచ్చాడవైనా పెద్ద రైతు నూరయ్య తనంత అవస్థపడి తెచ్చినా భర్త తను పడ్డ శ్రమను గుర్తించక ఆగ్రహిస్తున్నందుకు పద్దాలు కళ్లలో నీళ్లు తిరిగాయి

-"మ రేయింటికాడా లోవు మనోల్లంతా ఆరి కాడే తెచ్చుకుంటున్నారంట మావా -" ఆమె గొంతు నుంచి ఉక్రోషం ధ్వనించింది

"మ రియ్యల్లా కంట్రోలు బియ్యంనా గాపడుతాయ్యే మే?" - తిరిగి ఉరుకుతూ ప్రశ్నించాడు

"నా కేటి తెలుత్తాది? -" ముడివ ముఖంతో సమాధాన మిచ్చింది

"సరుకు సూసెకుండ తేడం తెలుత్తా కామోలు!" - పళ్లు కొరుకుతూ పిడుగుల కురిపించాడు

"ఏటిరా కీసులాట?- పిల్లదే నేరం సేసిం దిరా?"- అంటూ వీరాస్వామి కేకలు విన్న కులపెద్ద వెంకటేసు ప్రక్క గుడిసెనుంచి లోపలకు వచ్చాడు

"నూడు బాయ్యా! - యీ బియ్యాన్ని నూడు! - యి యిల్లా గున్నాయే టం నే నేటి సేసేది - వొంకా పోసీ లే సక్కటి యెండి రూపా యట్టుగెల్లి నూరయిగోరి మొకాన్నెట్టాను తరుక్కు తరుకూ రాల్లకి రాల్లూ, నూకలు నూకలూ! నీ తస్స డములు సేత్తే నే నేటి సెప్పేది?"- ఉద్వే గంతో బియ్యపు బుట్ట తీసుకు వచ్చి వెంక టేసు కందిచ్చింది పద్దాలు

"ను వ్వేటి సేత్తావ్ బుల్లీ! అయి బాగ సేసి నువ్వొల్లి గంజి కాయి ఓ రబ్బీ యీ రాసామీ, కుర్రదాన్ని కూక లెయ మోకు, ఆయ నమ్మో యియే కావల అప్పు ల్నగుగు ఆడి కా యేపారమ తెరికే" - అంటూ బుట్ట పద్దాలు చేతి కిచ్చి

ఎదుటి గుడిసెలోని అప్పల్ని పిలిచాడు వెంకటేశు

"సూరయిగోరు పెద్దరయితయినా రేసను కారు దుంది అదెట్టి పోగు సేస్ని బియ్యెం పెట్టి కొత్తా పాతా సందు సూసి మనలాటోల్ల కయన్నీ మారు బేరం సేత్తాడు" అని చెప్పాడు అప్పలు

"ఆరికి దాన్నెం పండుతాదిగా, మరి కారు తేడనుండొచ్చిం"దని ఆశ్చర్యంగా అడిగాడు వీరాస్వామి

"కొత్త గివ్వూ రొచ్చినోడికి నీకు తెలుక-ఆరి కన్నమా సేటీ, దాన్నె మున్నపతి రయితు కొడా కొరుడు లున్నయి"- అన్నాడు దారిని పోతూ చుట్ట వెలిగించుకునేందుకు వచ్చిన నారాయుడు

"బులిసామి కొర డీమంటె రోన్నాల్లు బొగుక లరిగేనా పనీ పాటా సేయించుకు సంపి సంపిచ్చాడుగందా, యీారందరి కెల్లా గిచ్చేర్రా కరనంమారాజు?" - కనుబొమలు ముడిపెట్టి ప్రశ్నించాడు వెంకటేశు

"మా సెల్లెలు బర తీయారో చ్చారెన్నెల్లయినా కొరు డిచ్చినోరే కాదు కరనంగోరు" - అన్నాడు అప్పలు

"ఆరి దయ రెక్కాడితే డొక్కాడ్డది ఆరికి ముదుపు సెల్లించటాకి మనకా డేటుందిరా? రయితులు కొమ టేదో ముట్టసెప్పి తలకో కొరుడూ సంపాయించి మనకా వేపారం సేత్తున్నోరు మన బాదలిలా గుండయ్ - సాల పొద్దోనట్టుండి యిం కెల్లి బల్లు మూయాలి యెల్లాను వెంకటేసయ్యా"అంటూ దీర్ఘ నిశ్వాసం వదలి ఆరిపోయిన చుట్ట తిరిగి ముట్టించి నారాయుడు గుమ్మం దాటబోయాడు

"అయితే బళ్లెక్కడికి బుల్లోడా?" - అంటూ యథాలాపంగా ప్రశ్నించాడు వీరాస్వామి

"మా కొమందు సూరయిగోరు పాతిక బత్తాల బియ్యాన్ని రామాగంలో బేర మిచ్చేరంట అ యీారేతిరి తోలుకెల్లప్ప సెప్పాల" - అని సమాధాన మిచ్చి నారాయుడు వెళ్లిపోయాడు

మిగిలిన ముగ్గురూ ఒకరి ముఖా లొకరు చూసుకున్నారు పద్దాలు ఒక్క రూపాయి బియ్యం సంపాదించడానికి తాను పడిన శ్రమనంతా వర్ణించి చెప్పిన మాటలు వీరాస్వామి చెవిలో ధ్వనించాయి ఆమె అంత శ్రమపడి తెచ్చిన పాడు బియ్యం కళ్లలో తిరిగాయి ఉక్రోషంతో వీరాస్వామి రక్తం వుబ్బెత్తుగా పొంగింది మరుక్షణంలో - ఆ దుర్భర పరిస్థితినుంచి విముక్తి పొందేందుకు తను చేయగలిగిం దేదీ తన చేతుల్లో లేదనే భావం పొడసూపే సరికి రక్తం ఒక్కసారిగా చల్లపడినట్టయి

"సూడన్నా యీ గోరం! - మన మీాద కూడు నేక సచ్చిపోతుండాం కంటోలు కొట్టాయిన బియ్యమే లో వంటడు పెద్దరయి తెత్తే కొట్టంత కొలిసిపోత్తడు మనలాటోల్లు యే రోజు అర్ధ యీ రోజు తెచ్చుకో కేటి సేత్తాం? - వున్నోరు కొముట్టారొక్కపారి కొనేసి యెనకేసుకుంట రది పోతే యేకొడి కో కొడి కి యిక్కడమ్మితే బాగుంటదా, పొరుగూరెల్లమ్మితే బాగుంటదా? - మనలాటోల్లు సచ్చిపోడమే గాని మరి దారి నేదేటి? - నాకెయెవ్వార మేటి పాలి పోనేదు"-అన్నాడు దిగులుగా

"యేటిరా యీ దురన్నెయం? మనోల్లకీడ రూపా యిచ్చుగొని రొండు తవ్వల రాల్లమిశ్ర బియ్యాన్ని పొరుగూరు సేరేత్తున్నా డీ సూరయిగోరు యీాయే వీటిని పొలిమేర దాటిమోకుండ సూత్తె బాగుంటదేమొ?" - హృదయంలో ఏమూలనో అణగారి వున్న అక్కసు వెల్లుబుకుతూంటే వెంకటేసుముఖంలో చూస్తూ అన్నాడు అప్పలు

"మన లాటో ల్లేటి మిని కేడుత్తారు! - మిగతో ల్లేమంటగో? - పెద్దోల్లని పిలుసుకు రారా ఆలోసిద్దాం యీారాసామీ" అన్నాడు వెంకటేసు అనిర్దిష్ట భావాలతో నలిగిపోతున్న అంతరింద్రియాలను అదుపులో పెట్టుకునేందుకు ప్రయత్నిస్తూ

వీరాస్వామి లేచి వెళ్లాడు కొంత సేపటికి హరిజన పెద్దలూ పిన్నలూ హరిజనవాడ మధ్యగన్న పెద్ద రావిక్రిందకు జేరారు ఏరోజు కారోజు ఆహార పదార్థాలకోసం తాము పడే అవస్థలూ - అగచాట్లూ - ఒకరి కొకరు చెలిబుచ్చుకుని వాపోయారు తా మిన్ని కడగండ్లననుభవిస్తుంటే గ్రామంలో పండిన పంటనీ, రేషను షాపుకు వచ్చిన బియ్యాన్నీ, అధిక లాభవాంఛతో తరలించివేస్తున్నా రనేసరికి సహించలేకపోయారు ఈ తరలింపు నరికట్టగల్గిన మార్గాల నూహించి తర్జన భర్జన చేసి ఏ నిర్దిష్టాభిప్రాయానికీ రాలేక సతమతమయి కృంగిపోయి తమ అసమర్థతకు కలిగిన నిరాశతో నిట్టూర్పుల్ని వదలి ఒకరి ముఖా లొకరు చూసుకున్నారు

"కొరు డున్నోడికేగోని సచ్చి గియెట్టినా కొట్టాయిన మరోడి కీడంలోదు మనోల్లలో సాలమందికి కరనంగోరు కొరుగు ముక్క గీకిచ్చినోరు కాదు అలాటోల్లంత సాటూ మాటూ రయితులకా డేదో కొడికి మిరి కేగుత్తుండారు యీాసరికి పెద్దోరంతదాన్నెనీ, బియ్యాన్నీ బేకుమారకెటుకొడికి గెంటేసినోరు కంటోలు బియ్యమిచ్చినాదంటె సాలు యీారేకొనేసి మారు యేపారం సేత్తుండారు సేత్తె సేసేరు, అది మన కేంనే అయి వూరు దాటి మోకుండ గుంటె రోజురోజు సందేల రూపాయి పారేస దేవులాడొచ్చు అంసేత మన మెల్లి సూరయిగోర్ని బల్లు తోలుకెల్లొద్దని బతిమి లాడితే ఆకే యింటారు; నేకుంటె బల్లని కరనంగోరికి పట్టిద్దాం తిమ్మెర్రోదులుద్ది కొందట్రా నాగన్నా?" - కులపెద్దల్లో ఒకడైన అంకాలు అందరి ముఖాలూ చూస్తూ గంభీర స్వరంతో నిశ్శబ్దాన్ని భేదించాడు

'బేసు గ్గుంది నీ యాలోసన! - యింకాగు మాత్తరం సెప్పేదేటి?" -అంకాలు అభిప్రాయంతో తన ఏకీభవాన్ని సూచించాడు మగో కులపెద్ద రాములు

"పదిమందికొడా వొస్పే నాగుం దూసు ఓరి కుర్రోల్లూ! మా యెనకమా లుండాల్సిందే, ముందు కెల్లి కీగులాడారంటె మక్కె లిరగమొత్తొ మనం నేయుం

రాజాబ్రాండ్ బంగారు కవరింగ్

ఆభరణములు

కలరు 10 సం॥ గ్యారంటీ



రెండు బాదం కాపీ చంద్రహారములు 24 అంచి పేట 1 కి రు 11/ సాదా నల్లపూసల చైను 18 యించి 1 కి రు 5/- ఫ్లవర్ నల్లపూసల చైను 18" యించి 1 కి రు 7/8/ ఆర్డరుతో 800 డిజైనులుగల క్యాటలాగు పంపబడును ప్యాకింగు పోస్టేజి రు 1 0 0 అదనము

రాజ గోల్డు కవరింగ్ కంపెని,(రిజిష్టర్డు)

రాజ బిల్డింగ్సు, మచిలీపట్నం

సెబుదామంతే అంతే కాదంట్రా యెంకటేసూ?" - యింకో కులపెద్ద నాగన్న తన అంగీకారాన్ని తెలియజేశాడు

"యింక సూడగ్గులెగండి" - అంటూ వెంకటేసు లేచి నిలబడ్డాడు

అందరూ ఉత్సాహంతో లేచిపోయి వెంకటేసు ననుసరించారు

2

"సూరయిగోరూ! - గిద్దగు గింజలు దొరక్క సత్తన్నాం మాకు పున్నెంకీయొద్దు డబ్బిత్తేనే యీయండి మా మనయిని బల్లు మలపండి" అంటూ బండ్లను సమీపించిన హరిజనులు సూరయ్యను దీనంగా ప్రార్థించారు

సూరయ్య చెల్లబోయాడు కొన్ని క్షణాలకు తెప్పరిల్లి మరుపూటకు గతిలేని పంచములు తనకు నీతులు చెప్పి తన వ్యాపారానికి ఆటంకం కల్గించే పర్యంతము వచ్చారనే విషయాన్ని సహించలేక ఆగ్రహావేశపరవశుడయాడు తీవ్రించాడు తనతో అనవసర జోక్యం కలుగజేసుకుంటున్నందుకు రాబోయే ఫలితాన్ని గుర్తించమని గద్దించాడు భయపెట్టాడు

హరిజనులు చలించలేదు మరింత ప్రాధేయపడ్డారు. సూరయ్య కోపోద్రేకం చెలియలకట్ట దాటింది తనబోటి పెద్దరైతు మాటలకు కానీకి కొరగాని వ్యక్తులు నిర్లక్ష్యం చూపుతున్నారనే ఆవేశంతో ఆపాదమస్తకం కంపించిపోయాడు ఉద్వేగంతో తనచేతనున్న కర్రను బండి ప్రక్కనున్న వ్యక్తిపై విసరాడు ఆ విసురు గురి తప్పి ఎద్దుకు తగిలి ఎద్దు పరుగు తీసింది రెండవ ప్రక్క ఎద్దు దాని ననుసరించింది వెనుకనున్న బండ్లు సూరయ్య బండిని వెన్నంటాయి

"బతిమిలాడినా బల్లాపకుండ తరుముతున్నోరు సేనదూర మొచ్చేసినయ్ సిడతలూడదియ్యండసె!" - అనే కేక హరిజనుల మధ్య నుంచి వినిపించింది

వీరాస్వామి ఒక్క అదటులో వెళ్లి సూరయ్యబండి కెదురుగా నిలచాడు మరుక్షణంలో - "సంపేడురా!" - అనే వీరాస్వామి అరుపూ - "ఆఁ!" - అనే సూరయ్య కేకా - బండి మీదనుంచి దూకి ఎవరో పరువెత్తుతున్న శబ్దమూ ఒకే సారి ధ్వనించాయి

రెప్పపాటులో హరిజనులు బండ్లను చుటుముట్టారు బండ్లు తోలేవారు కాళ్ళ శక్తిని పరీక్షించుకున్నారు జరిగిన సంఘటనేదో తెలియక హరిజనులు నాల్గు వేపులా కలియ దొక్కుకున్నారు బండ్ల ప్రక్కకు వచ్చిన రాములు ఓ ప్రక్కగా ఎవరో పడి వున్నట్టనుమానించి ఆ ప్రదేశం చేరాడు చేరి నిర్మలనీలాకాశంలో ప్రకాశిస్తున్న తారకాకాంతిలో అచేతనుడై పడివున్న వీరాస్వామిని గుర్తించి వాని తల పట్టి లేవదీయబోయాడు చేతికి తడి తగిలినట్టయి క్రిందకు వంగి వీరాస్వామిని పరీక్షగా చూసి వాని అర్ధనగ్న శరీరం తలనుండి కారే రక్తంతో పైకప్పు కప్పుకుని వుండడం గమనించి త్రుళ్ళిపడి - "యీరాసామి బుర్ర సితిగినట్టున్నాది, రకతంలో రయ్యో!" - అంటూ వెర్రి కేక పెట్టాడు

అందరూ నిశ్చేష్టితులై ఎక్కడివారక్కడ నిలచిపోయారు

దడదడ లాడే హృదయంతో నాగన్న రాములుదగ్గరకు వెళ్లి వీరాస్వామి ముక్కు రంధ్రాల సమీపంలోనూ, గుండె మీదా చేతినుంచి పరీక్షించి కొంత కుదుటపడి - "ఊపిరి పోలేదు బెగి యింటికి సేరేసి సిగురోయ్యండి సూడొద్దు!!" - అని అరిచాడు

నాగన్న కేక స్తంభించి నిలచివున్న హరిజనులను చేతనావస్థకు తీసుకువచ్చింది ఆతృతతో అయిదారుగురు ముందుకు వచ్చి వీరాస్వామిని లేవదీసి సాయంపట్టి ఇంటికి తీసుకువెళ్లారు మిగిలినవారు బియ్యంతో వున్న నాలుగుబండ్లనూ గ్రామంపైపు మరలించారు

బండ్లు కొన్ని గజాలు ముందుకు వెళ్ళాయి ఇంతలో గ్రామకర్ణం వెంకటపతినీ, మరి కొందరు పెద్ద రైతుల్నీ వెంట పెట్టుకుని వచ్చిన సూరయ్య బండ్లను సమీపించాడు

వెంకటపతి బండ్ల నాపుజేయించి - "వుండవలసిన బస్తాలన్నీ వున్నాయో గల్లంతయినాయో చూడవోయ్ సూరయ్యా" - అని ఆజ్ఞాపించాడు

"సూసుకోండి బాబయిగోరూ మేమేం దొంగతనం సేటానికి సూలేదు సరిగ చూసుకోండి!" - అన్నాడు రూక్షంగా ముందు నిలబడ్డ వెంకటేసు

"అబ్బే! దొరలు!!" అంటూ బండ్ల మీద కెక్కి "మూడు బళ్లమీద మూడార్లు పెద్దెనిమిది, నాలుగో బండిమీద ఏడు, మొత్తం యిరవై యయిదు బస్తాలు అంతేనా సూరయ్య మామా?" - అంటూ బండి దిగాడు కూడావచ్చిన రైతు గోపాలస్వామి

"అంతే" క్లుప్తంగా జవాబిచ్చాడు సూరయ్య

"పున్నెని కెత్తుకెల్లే యెదవేసాలు సూకాడ సేవండి బాబయిగోరూ" అన్నాడు నాగన్న

"తుంటరిపని చేసినందుకు కోరు మూసుకూర్చోక సమాధానాలు కూడా ఎందుకురా నాగాయా?" - అని, "బళ్లు మా యింటికి పట్టించండి గోపాలస్వామీ" - అంటూ ఆజ్ఞాపించాడు గ్రామాధికారి

బండ్లు కదిలాయి హరిజనులు వెంకటపతితో తాము సూరయ్యను సమీపించిన ఉద్దేశమూ, ఆ క్షణంవరకూ జరిగిన సంగతులూ యథాతథంగా వర్ణించి ముగించేసరికి గ్రామంలో ప్రవేశించారు

"యిరు పక్షాలు చెప్పేదీ విన్నాను.

(26-వ పేజీ చూడండి)

ఇది స్వానుభవం సుమండీ-!!
అబద్ధంవా సుబద్ధంవా అనికాదు'
ఒక్క 40 రోజులు మందుసేవించాను. నా బహు పురాతన మేహజబ్బు పటాపంచలైంది!!
కుష్టు - బొల్లి - సుఖ-చర్మ రోగాలకు వీరి చికిత్స అమోఘమైన అశ్వనీకుమారం అనాలి -
రెడ్డి & కో (Regd)
H O గోపాలపురం
వయా తణుకు (తూ॥ గో॥ జిల్లా)
★
బ్రాంచిలు:
సికింద్రాబాద్, 3562 క్రింగ్సువే
రాజమండ్రి - మెయిన్ రోడ్డు.
బెజవాడ - గాంధినగరం
వాల్తేరు - ఆర్ యస్ పోస్టు
నెల్లూరు - కాపువీధి

రామరాజ్యం

(22-వ పేజీ తరువాయి)

మిగతా సంగతి సందర్భాలు నేను చూసుకుంటాను మీరింక వెళ్ళి దెబ్బ తగిలిన వాడికి మందూ మాకూ చూసుకోండి మీరింక వెళ్ళొచ్చు -" అంటూ వెంకటపతి హరిజనులకు చెప్పిపంపాడు

సూరయ్యా, కూడా వున్న వారూ బండ్లతో వెంకటపతియింటికి చేరారు

3

సూరయ్య యిరవై రూపాయల నుంచి మొదలుపెట్టిన బహుమతీ బేరపు సంఖ్య నూటయాభయి వరకూ పెరగడమూ, వెంకటపతి రిపోర్టు వ్రాత ముగించడమూ ఒకేసారి జరిగాయి సూరయ్య నోట్లను లెక్కించి గోపాలస్వామిచేతి కందించాడు

"మీరు ఫిర్యాదు రాసి పంపితే పరువుగా బతికేవాడ్లరిపాలవడం తప్ప మీకు మాత్రం కలిసొచ్చే దేముందో సెలవియ్యండి కర్ణంగారూ? - మా సహాయం మీకుండాలి, మీదీ మాకుండాలి ఈసారికిల్లా పోనియ్యండి మీ మాట కెప్పుడూ అడ్డు చెప్పకుండా ఎప్పటి కప్పుడు మీ మామూళ్లు మీ కిచ్చేస్తూనే వున్నాం ఏ కర్చు కరామతులకో అడ్డొస్తాయి ఇవిగో- యి వుచ్చుకుని సూరయ్యమామ నొదిలెయ్యండి" - అంటూ గోపాలస్వామి నూటయాభయి రూపాయలు వెంకటపతి చేతిలో పెట్టబోయాడు

"సూరయ్యమీద నాకేం పగ లేదని అతగాడికీ తెలుసు, నిన్నూ కాదననని నువ్వా యెరుగుదువు డబ్బుకోసమనుకుంటున్నావేమో, వెధవ డబ్బు! - మన్ని డబ్బు గడించిందా, డబ్బును మనం గడించామా! ' - నాకు డబ్బు లెక్కం కాదు - అం - యింతకీ చెప్పవచ్చిం దేమిటంటే- ఈ మాలమాదిగలకు వాళ్లంతట వాళ్లు బళ్ల నడ్డుకొట్టే తెలివీ, సూరయ్యలాటి మోతుబరిని కాదన గలిగిన గుండెనిబ్బరమూ వున్నట్టయితే యింతకాలంనుంచీ ఒక్క గింజకూడ ఊరు దాటి వెళ్లలేదని మనందరం ఎరుగుదుం కాగా వాళ్లిప్పుడిల్లా ప్రవర్తించారంటే వీళ్ల వెనక నెవరో వుద్దండపిండ ముండి వీళ్లనిల్లా ఆడించాడని అనుకోక తప్పదు పోనీ నా అభిప్రాయం తప్పని భావించి, వీళ్లంతట వీళ్లే కడుపు కాలి అడ్డగించారనే అనుకుందాం అల్లాంటప్పుడు యింతదూరం సాగించిన వ్యవహారం యింతతో తృప్తిపడి వాగులుతారన్నమాట కల్ల నేను రిపోర్టివ్వకపోయినా వాళ్లే వెళ్లి ఆ పని కాస్తా చేసితీరుతారని నమ్మి తీరాలి అంచేత ఏవిధంగా చూసినా ఈ బియ్యం అధికార్లకు స్వాధీనపరచి తీరాలి తప్పదు" - నోట్లు తీసుకోకుండా ముఖం చిట్లించి, దీర్ఘాలోచనలో నున్నట్టు కనుబొమ లెగురవేసి ఆకాశంలో చూస్తూ, సమాధానమిచ్చాడు వెంకటపతి

"మీరిల్లా గంటే మా బోటివాళ్లు బతగటమే కష్టం మరో యాభయి తీసుకొని రక్షించండి" - అంటూ ప్రాధేయపడ్డాడు సూరయ్య

"నేనయితే ఏదో వకటి చెయ్యొచ్చు మునసబు నేం చేస్తావు? - సూరయ్యా! - నేనెంత చెప్పినా నీకు బోధపడడం లేదు వాళ్లు వీరాస్వామి తల పగిలిందంటున్నారు కూడాను రేపు ప్రొద్దుటే వచ్చి నా మీద పడితే నే నేం చెప్పాలి? వాళ్లూరుకున్నా రామేశం వూరుకోనిస్తాడనుకోను తను మహా నిజాయితీ వున్నవాడల్లే అవినీతనీ, అక్రమమనీ, వాడి ముఖమనీ నోటికి వచ్చినట్టల్లా వాగుతూ అడ్డమయిన చమురుకాళ్ల సన్యాసినీ వెంటేసుకు వచ్చి పెద్దా చిన్నా భేదం లేకుండా గణాచారిలా మీద పడతాడు పై అధికార్లతో చెప్పి అల్లరి చేస్తానంటాడు సూరయ్యబాబూ! - నువ్వు నన్ను నమ్మకపో, అసలు వాడే వీళ్లని రెపెట్టి వెనకనుంచి హంగు చేస్తున్నాడని నా నమ్మకం - అన్నట్టు మరిచిపోయాను బాబూ! మొన్న రామేశమూ నువ్వూ కేకలేసుకున్నారని విన్నాను, అదెందుకూ ?-" తనకు రామేశంమీద నున్న ద్వేషాన్ని తెలియనివ్వకుండా సూరయ్యకూ రామేశంకూ మధ్య విభేదాలను మరింత వృద్ధిపరచి, యిప్పుడు చేజిక్కిన అవకాశాన్ని వినియోగించుకుని ఆరని అగ్నిహోత్రం చెలరేగేలా చేయాలనే వాంఛతో మాటల్లో తేనెవాకలు ప్రవహింపజేస్తూ సూరయ్యమీద తన కెంతో అభిమాన మున్నట్టు నటించాడు వెంకటపతి

"తన సొమ్మేదో పోయినట్టరచుకుంటూ వచ్చాడు మొగం వాచీలా నాలుగూ పెట్టాను అయితే నేం! - ఆ మొగానికి సిగ్గా ఎగ్గా! - అబ్బెబ్బె! - మా బక్కావు పల్లెంకడి చేలో పడిందని పల్లెంకడి కొడుకు కట్టేశాడు మా పాలేర్లొ యిప్పగొచ్చాడు అది తెలిసి పల్లెంకడికి కబురంపి కనుక్కుంటున్నా తనప్పుడింట్లో లేక పోతే కుర్రాడు తెలియక కట్టేశాడనీ, జరిగిన తప్పిదానికి కొడుకును మందలించుకుంటాననీ పల్లెంకడంటున్నాడు రామేశంగారా పక్కనెక్కడో వున్నారేమో దూపెల్ని చేలమీద పడి బతకమని వదలటమూ, ఆ బాధ భరించలేక కట్టేస్తే వాళ్లేదో నేరం చేసినట్టు నిలదీయటమూనా? అంటూ ఏదేదో చదువుతూ చక్కావొచ్చాడు చూడండి వర సెలాగుందో!" - అన్నాడు కోపురించిన ముఖంతో సూరయ్య

"చూశావా! - వాడి వరసే అంత నేను చెప్పలేదూ! - నన్నింక మొగమాట పెట్టొద్దు" - అని వింతభంగిమంలో తల వూపి -

"శ్రీరాములూ! - పని చెబుతున్నాననుకోక ఒక్కసారి వెట్టాడిని పిలిచిపెట్టు మా బాబు నాకు తమ్ముడు వరసలే, అంచేత నువ్వంటే స్వతంత్రం చూడు మరి - పడుచువాడివి ఎంత హుషారుగా వుండాలి!" అంటూ చిరునవ్వుతో స్తంభానికి జేర్లపడి కూర్చున్న యువకు ణ్ణుద్దేశించి చెప్పాడు వెంకటపతి

"ఈ వక్కమాటా విని మీరు తోచింది చెయ్యండి పెద్ద మాదిగలు నలుగురికే కబురంపి వీరాస్వామికి దెబ్బతగిలినందుకు పాతికో పరకో వాళ్ళ చేతులో పెడితే వాళ్లే నోరుమూసు కూర్చుంటారు సూరయ్యదే తప్పని ఆ కాసేపూ అందాం, నష్టమేమొచ్చింది? - మునసబు కేం తెలుసు నా మొగం! మీ రెట్టమన్నచోట అతగాడికి చేతయిన సంతకం బరుకుతాడు మీ రింక మాటాపెద్దు కానీయండి మరో పాతి కుచ్చుకుని ఫయిసలు చెయ్యండి-" అంటూ రెండువందల యిరవై అయిదు రూపాయలూ వెంకటపతి చేతిలో పెట్టాడు గోపాలస్వామి

వత్తిడి భరించలేక యెంతో అయిష్టంగా పుచ్చుకుంటున్నట్టు ముఖం ముడిచి- "మనిషంటే నువ్వే మనిషివోయ్ గోపాలం మామా! - పట్టిన పట్టు నెగ్గించుకున్నావు సూరయ్యా నువ్వు రావడంతోటే అనుకున్నాను కాళ్లు కట్టేసి మీ రెల్లాగూ నా చేత ముంతెడు నీళ్లూ తాగిస్తారని అనుకున్నట్టుగానే జరిగింది — సూరయ్యబాబూ! నీకు తెలవదు యిల్లాంటి వ్యవహారాలంటే సామాన్యం కాదు, కొంప లంటుకుంటాయి నువ్వు కావలసినవాడవడంచేత వూరుకోవలసివచ్చిందే కాని నువ్విచ్చే డబ్బు చూసి కాదు మరొకడయితే వేలిచ్చినా యింత మహోపకారం చేయను అర్ధరాత్రయినా నువ్వొచ్చి తలుపు తట్టావనే సరికల్లా నీ వెంటపడి వచ్చి వాళ్లని పంపించేశానంటావా లేదా?" - అంటూ తను వుచి

తంగా ఉపకారం చేసినట్టూ, అతనికి ఉపకారం చేసేందుకే తా నక్కగున్నట్టూ యెంతో ఆప్యాయంగా చెప్పి దీపం దగ్గరగా వెళ్లి ఒక్కొక్క నోటూ వెలుగులో విడివిడిగా తీసి గీటిగుర్తులూ, చిరుగులూ, నలుగుడూ, మరకలూ, పరీక్షించి సిరామరకపడ్డ రూపాయి నోటు వేరు చేసి "ఇల్లాంటివి బస్తీల్లో అయితే చెలామణీ అయిపోతాయి యిక్కడ కోమటి గురవయ్యలాంటివాళ్లు చచ్చినా తీసుకోరు మరోటి మాగు" - అంటూ ఆ నోటు సూరయ్య చేతి కిచ్చాడు

సూరయ్య ఆ నోటు తీసుకుని మరోటిచ్చి "ఈ రోజుల్లో డబ్బిచ్చినా ఎవరుపకారం చేస్తారులెండి! ఈ మాలమాదిగల్ని చూడండి, చస్తున్నామంటే లేదనకుండా పావలానో, అర్ధశేరు బియ్యం పోస్తూనేవున్నా ఎదురు తిరిగారు వీళ్లల్లో విశ్వాస మెక్కడుందో చెప్పండి! దొంగముండావాళ్లు నా కింక సెలవిప్పించండి" - అంటూ సూరయ్య నల్లబడ్డ ముఖంతో లేవబోయాడు

"వాళ్ల వ్యాపారంకూడ ఫయిసలు చెయ్యమన్నాడుగా గోపాలం మామ? - వాళ్ళకు పారేసే దేదో పారేసి వ్యవహారం చక్క పెట్టుకుని వెళ్ళడం మంచిది ఏం మామా, ఏమంటావు?" అన్నాడు వెంకటపతి గోపాలాన్నుద్దేశించి

"మీ యిష్టం" - గోపాలస్వామి ముఖం ముడిచి నెమ్మదిగా జవాబిచ్చాడు

"శ్రీరాములూ! పాపం నీకు పని తప్పిందని సంతోషించాను కాని తప్పలేదు. నువ్వు బుద్ధిమంతుడివి వెళ్లి పెద్దమాదిగల్ని నేను రమ్మన్నానని చెప్పి తీసుకురా పనిలో పని, వట్టివాడిని కూడా వెంటపెట్టుకురావడం మరచిపోకు" - అని వెంకటపతి శ్రీరాములుకు సందేశమిచ్చాడు.

శ్రీరాములా సందేశాన్ని శిరసావహించి వెళ్ళి పది పదిహేను నిముషాల్లో "- వీరాసామి కింత సారా పట్టించి వాళ్ళంత తాగి వొళ్లు తెలియకుండా పడుకున్నారు తమరు రమ్మన్నారంటే తెల్లా రొస్తామని చెప్పారు నేనొచ్చేశానం"టూ వట్టి వాడితో వచ్చాడు

వెంకటపతి కళ్లు క్రొత్త ఆలోచనలతో మెరిశాయి

"వీళ్లీ మధ్య మరీ మితిమీరిపోయార్లే! తెగ తాగుతున్నారు ఎందు కెందుకని యెప్పటి కప్పుడు వదిలేస్తూవచ్చాను సరేలే సూరయ్యా!-మీ రింక వెళ్లొచ్చు!" అన్నాడు వెంకటపతి అతని కంఠంలో కౌటిల్యం ప్రతిధ్వనించింది

"మీ రిల్లా వాళ్లవేపు కళ్ళెత్తి చూడక పోడంచేతే వాళ్లంత పేట్రేగారు" - ఉక్రోషంగా అన్నాడు సూరయ్య

"వాళ్లను పోలీసుల కప్పగిస్తే పోయిలో పుల్లముక్కలు వచ్చే మొగమాటం పోవడం తప్ప నా వల్లో ఏ మెరుగుతుందో చెప్పు"- సూరయ్యముఖంలో రెప్పలసందునుంచి చూస్తూ చిరునవ్వుతో సమాధాన మిచ్చాడు వెంకటపతి అతని చూపులో - నవ్వులో మోసం తొణికిసలాడింది

"మీరు మాదగ్గర మాత్రం గుంజటం లేదూ?" కోపంగా ప్రశ్నించాడు గోపాలస్వామి.

"ఉచితంగా యిస్తున్నట్టు చెబుతారేమిటి? యిచ్చారో నాచేత పని చేయించుకుంటున్నారో! - యింతకే - మాటవరసకన్నంత మాత్రంచేతే కోపం రావాలిటోయ్ మామా? - నాకు మాత్రం వాళ్లని పెచ్చు పెరగనివ్వా లనుందీ! - అబ్బెబ్బె! - సమయంకోసమే నేనూ చూస్తున్నా యివ్వాళ సూరయ్యబాబుమీద తిరగబడ్డారు. రేపు మరోడిమీద కలియపడతారు, ఎల్లుండి నాకెదురుతిరుగుతారు మన మేపని చేసినా ఒక్క దెబ్బలో రెండుపక్షులు రాలాలి, సూరయ్యబాబూ! చక్కటి సలహా యిస్తాను నీ కోపిగుంటే ఆ దారిని వెళ్లు వీళ్లరోగం కుదురుతుంది-" అన్నాడు వెంకటపతి ఎంతో నమ్మకం పుట్టిపడుతున్నట్టున్న స్వరంతో. "చిత్తం" అంటూ ఉత్సాహంతో వెంకటపతి ముఖం చూశాడు సూరయ్య

వెంకటపతి సూరయ్యనీ గోపాలస్వామి నీ ప్రక్కగా పిలచి మంతనాలాడాడు కనుబొమ లెగురవేసి తర్జని వూపుతూ తియ్యటి కబుర్లు చెప్పాడు. 'దీని కింక తిరుగులేద'ని హుందాగా తల ఎగురవేశాడు వెంకటపతి మధురవాక్కులలో తలమునకలయిన సూరయ్య తనాక్షణంలోనే హరిజనులను హతమార్చి వేశాడనుకున్నంత పరవశత్వంచెంది తృటిలో వెళ్లి వెంకటపతి చెప్పబోయే సలహాకు ముందుగానే యిచ్చేందు కంగీకరించిన నూటయాభయి రూపాయలు తెచ్చి వెంకటపతి కిచ్చాడు

"నువ్విప్పుడు రామేశాన్ని జాలితలచి వదిలేసినా వా డూరుకుంటాడంటే నేను నమ్మను వాళ్ల వెనకాల వుండి వాడెల్లాగా చక్రం తిప్పక మానడు అంచేత వాణ్ని గూడా పనిలో పని యిప్పుడే కుక్కేశామంటే తర్వాత ఆట్టే శ్రమపడ నక్కర్లేదు యింతకీ నువ్విప్పుడు చేయవలసిం దేమిటంటే—రామేశం ప్రొద్దుటే కొందర్ని—వాళ్ల పేర్లు నేను చెబుతాలే—వెంటేసుకుని నీయింటికి వచ్చి, నువ్వు తిండికోసమూ పాలేర్ల జీతంకోసమూ వుంచుకున్న ధాన్యం తాను వెంటపెట్టుకుని వచ్చినవారికి అప్పుగా గాని, ఖరీదుకుగాని యివ్వాలని చెప్పాడనీ, నువ్వా విధంగా చేయలేనని చెప్పడంచేత ఆగ్రహించి నిన్నేదో అంటూంటే దారినిపోయేవాళ్లు — ఆ సాక్షుల పేర్లు కూడా ఆలోచిద్దాంలే— వచ్చి మందలిస్తే రామేశమూ, అతనికూడా వచ్చినవాళ్లూ వెళ్లిపోయారనీ, ఆతర్వాత రామేశం ప్రోత్సాహంతో ప్రొద్దుటవచ్చిన మనుష్యులు అర్ధరాత్రి వేళ గోడదూకి నీ యింట వసారాలో ప్రవేశించి అక్కడ పేర్చివున్న ధాన్యం బస్తాలను దొడ్డిదారిని బయటకు పట్టుకుపోతూంటే అయినధ్వనికి నువ్వులేచి బయటకువచ్చి శబ్దం వినిపిస్తున్న వైపుకు బేటరీలైటు వేసి చూశావనీ నువ్వు లైటువెయ్యడంతోటే వీరాస్వామి ఒక్క దూకులో వచ్చి నీమీద కలియబడడంతోటే నీచేతిలో లైటు క్రిందపడిపోయిందనీ— ఆ వేశంతో నువ్వు వాడితో పెనుగులాడి నాదగ్గర వున్న కర్రతో వాడిని కొట్టావనీ, ఈలోపున అప్పలు నీవెనుకనుంచి వచ్చి నిన్ను క్రిందపడత్రోసి నోరు నొక్కాడనీ, కోపావేశంలో వుండడంచేత కేకలు వేద్దామనే ఆలోచనకూడ నీకు కలుగలేదనీ—ఈ స్థితిలో రాములూ వెంకటేశూ వచ్చి నిన్ను స్పృహతప్పేలా కొట్టారనీ—యిదంతా మొదట బేటరీలైటు వెలుగులోనూ ఆతర్వాత నక్షత్రాల కాంతిలోనూ నువ్వు గుర్తుపట్టగలిగావనీ,—నీకు తెలివివచ్చిన తర్వాత లేచి ప్రక్కవాళ్లనూ, యింట్లోవాళ్లనూ పిలచి, వెళ్లి చూడగా అయిదు ధాన్యంబస్తాలు తరిగివున్నాయనీ, ఈసంగతి వెంటనే గ్రామాధికార్లకు రిపోర్టు చేసుకున్నావనీ వ్రాయించియియ్యి. ఆ తర్వాత గ్రంథం ఎల్లా నడుస్తుందో, వాళ్ల గతులేమవుతాయో నీకే తెలుస్తుంది నువ్విల్లా చేశావంటే నువ్వు బియ్యం దొంగరవాణా చేస్తున్న సంగతి కప్పుపడిపోవడమూ, దొంగతనం నేరానికి వాళ్లు శిక్షింపబడడమూ ఒకేసారి జరుగుతుంది —" అంటూ నొసలెగురవేస్తూ చేయవలసిన కార్యక్రమాన్ని సూరయ్యకు బోధించాడు వెంకటపతి

"మీరు గీసినగీటులో నడుస్తాను కడంటా చూడవలసిన భారం మిమ్మల్ని నమ్మి మీమీదే వుంచుతున్నాను—" సూరయ్య వెంకటపతి ఆలోచనను ఆనందంతో అంగీకరించాడు తన తంత్రం ఫలోన్ముఖమైనం

దుకు వెంకటపతి విజయగర్వంతో బ్రహ్మానంద భరితుడై ఆ సంతోషాన్ని పైకి కనపడనీయకుండా చిరునవ్వులో ఒదిగించి—

"చూస్తానుగా!" అంటూ లక్ష్మీనారాయణ అనే మరో రైతుచేత తను చెప్పేవిషయం రిపోర్టు వ్రాయించి సూరయ్యచేత వేలిముద్ర వేయించి ఆకాగితం పుచ్చుకుని మిగతాపని ఉదయం పూర్తిచేస్తానని చెప్పి అందరినీ యిండ్లకు పంపి, తన అదృష్టదేవతను కొనియాడుకుంటూ నిశ్చింతగా నిద్రించాడు.

4

తమమీదేమో నేర మాపాదింపబడి అధికార్లకు రిపోర్టు చేయబడిందని గ్రామంలో అస్పష్టంగా చెలరేగిన గుసగుసలను విన్న హరిజనులు ఏదో మోసం జరిగిందని అనుమానించారు ఆందోళనతో వెంకటపతి వద్దకు వెళ్లారు

"సూరయ్యేది రాసిచ్చాడో అదే పంపాను మీరేది రాయించి యివ్వాలనుకుంటున్నారో అదీ యివ్వండి పంపుతాను ఎవరే అర్జీ యిస్తే దాన్ని పై అధికార్లకు అందజేయడం మా విధి యిందులో నేరమాత్రం చేసేదేముంది?" - అని తీవ్రంగా సమాధాన మిచ్చాడు వెంకటపతి

"యిప్పటికైనా వెళ్లి అపరాధం మన్నించమని సూరయ్య కాళ్లకు దేవుళ్లాడండి తాహతు మించి సంబంధంలేని పనుల్లో కలుగజేసుకోక వెళ్లండి సూరయ్య వినకపోతే అప్పుడు మాదగ్గరకు రండి ఏదో ఒకటి చేద్దాం" అంటూ ఆదేశించాడు వెంకటపతి ప్రక్కనే కూర్చునివున్న గ్రామమునసబు బసవేశ్వరుడు

వీరాస్వామికి తగిలిన దెబ్బకు అధమం సానుభూతైనా చూపించక గ్రామాధికార్లు సూరయ్యతో సహకరిస్తున్నారని హరిజనులు గుర్తించి తెల్లబోయారు తమకొరకేదో ఆపద పొంచివుందని గ్రహించారు ఆ రాబోయే విపత్తేదో తెలిసికోలేక కలవరపడ్డారు తమలో యే నేరమూ లేకపోయినా తమ ఆర్థికదుస్థితివల్ల తాము గ్రామాధికార్లవల్ల నిర్లక్ష్యం చేయబడి తెలియని ఏదో అగాధంలో త్రోయబడుతున్నామని నిర్ణయించుకొని భయోద్రేకంతో గత్యంతరమూహించలేక కంపించి నిరుత్తరులయ్యారు అనిర్దిష్ట భావాలతో, భయాలతో నలిగిపోతున్న వారి ఆలోచనలలో - తామంటే ఏ వేళా సహాయ సానుభూతులు ప్రదర్శించే రామేశం తటిల్లతలా మెరశాడు గ్రామాధికార్లవద్ద సెలవు తీసుకుని వెళ్లి జరిగిన సంఘటన సమూలాగ్రంగా రామేశానికి తెలియజేసి సహాయాన్నర్థించారు

అసమర్థులూ, అజ్ఞానులూ, నిస్సహాయులూ అయిన వారిమీద నిర్దాక్షిణ్యంగా అత్యాచారానికి పాల్పడడం భావ్యం కాదని గ్రామాధికార్లకూ, సూరయ్యకూ చెప్పజూశాడు రామేశం

సూరయ్యముఖం చిట్లించి రామేశం మాటల్ని వినిపించుకోకుండా వెళ్లిపోయాడు

"నీ కిందులో సంబంధం లేకపోతే నీకీ బెడదంతా ఎందుకు రామేశం?" అన్నాడు వక్రీకరింపుగా వెంకటపతి

"సూరయ్య కొంపమీదపడి దోచుకోమని వాళ్లను పంపింది కాకుండా మాకేదో

ఉపదేశాలివ్వడానికే ముఖం పెట్టుకుని వచ్చావ్?" - అన్నాడు తీవ్రంగా 'ఓ, బ్రాము వ్రా' అనే పొడి అక్షరాల సంతకంమాత్రం చేర్చి, కాకలుతీరిన గ్రామోద్యోగిగా ప్రఖ్యాతిపొందిన బసవేశ్వరుడు

రామేశం నిర్ఘాంతపోయాడు పుష్కలంగా పంటపండిన ప్రదేశాల్లో పావగా పంటనీ, బేడ పంటనీ, - పంట నష్టమయిన చోట్ల పదణాల పంటనీ అంచనాలు వేసి ప్రభుత్వానికి తప్పుడు లెఖ్ఖల నందిస్తూ - దేశంలో క్షామపరిస్థితుల్ని నెలకొల్పడమే కాకుండ, అక్రమ వ్యాపారులైన నిలువదారులతో సహకరించి ఆకలిచావులకు కూడ కారణమౌతూ - కులానికీ, కులానికీ - వ్యక్తికీ, వ్యక్తికీ మధ్య విభేదాలనీ, విద్వేషాలనీ పురికొల్పి, కోర్టుల కెక్కించి - శాంతి సౌభాగ్యాలతో, సహనంతో, తృప్తితో, భోగభాగ్యాలతో తులతూగుతూ దేశౌన్నత్యానికి జీవగర్రలుగా వుండే గ్రామసీమల్ని - దరిద్రదేవతా విహారభూములుగా జేసి, వికటాట్టహాసాలతో ఆనందించే గ్రామోద్యోగుల్ని తలచుకుని ఉద్విగ్నుడయాడు

దేశాన్ని పరిపాలిస్తున్న స్వదేశీ ప్రభుత్వం తలపుకువచ్చి సంఘవిద్రోహు లరికట్టబడగలరనే విశ్వాసంతో కల్గిన ఉత్సాహోద్రేకంతో పోలీసువారివద్దకూ, రివెన్యూ అధికార్లదగ్గరకూ, ఆహారశాఖోద్యోగుల ఎదుటకూ హరిజనులను అర్జీలతో పంపి యావద్విషయాన్ని సముఖంలో చెప్పించాడు

"అయ్యో! పాపం దెబ్బ బలంగానే తగిలిందే! - విన్నాంగా, వెళ్లండి తర్వాతవచ్చి విచారణచేస్తాం" —అన్నారు ఆహారశాఖోద్యోగులు మొసలి కన్నీళ్లతో

"మీరేదో దోపిడీ చేశారని ప్రొద్దుటే స్టేషనుకు రిపోర్టువచ్చింది చూడగా యిదే మోపార్టీల గంద్రగోళంలా కన్పిస్తోంది వీలుచూసుకుని వస్తాము ఈ లోపున అల్లర్లు చేశారంటే పూచలు లెక్క పెడతారు, జాగ్రత్త వెళ్లండి-" అన్నారు తీవ్రంగా పోలీసువారు

"అరే! వాడికి తలపగిలిందే!- సంఘటన జరిగిన తక్షణంవచ్చి ఎందుకు చెప్పారుకాదు?- యింతకీ గ్రామాధికార్లు లంచం పుచ్చుకోవడం మీరు చూశారా?- లేకపోతే వూహించారా?-కర్ణం మునసబుల్ని తీరికైన తర్వాత కబురుచేసి కనుక్కుంటాను మీ రింక వెళ్లవచ్చు" అన్నాడు నీళ్లు నములుతూ రివెన్యూ అధికారి

అధికార్లకు రిపోర్టుచేశారనే సరికి భూస్వాములు హరిజనులను పనిపాటలకు, కూలికి పిలువక బహిష్కరించారు రామేశంమీదా హరిజనులమీదా కక్షవహించారు రోజులు వారాలు దొర్లిపోయాయి కాని ఏ అధికారీ గ్రామంలోకివచ్చి నేరవిచారణచేసే బాధ్యత వహించనందుకు రామేశం ఆశ్చర్యపడ్డాడు క్రిందినుంచి పైదాకా ఆహార సమస్యతో సంబంధమున్న ప్రతి అధికారికీ గ్రామంలో జరిగిన బియ్యం దొంగరవాణా వ్యాపారాన్ని వివరిస్తూ హరిజనులచేత తిరిగి అర్జీల నిప్పించాడు

"ప్రజలు ప్రభుత్వంతో సహకరించి అక్రమ నిలువదారుల్నీ, దొంగవ్యాపారుల్నీ, తిండిదొంగలనీ బయట పెట్టండి ప్రభుత్వం దోషుల్ని తీవ్రంగా శిక్షించేందుకు కఠినశాసనాల నమలులో పెట్టింది" అని ప్రతిరోజూ పత్రికలలో ప్రభుత్వ ప్రకటనలు చదువుతున్న రామేశం తమ అర్జీలు విచారణకు రాకపోవడం చూసి ఆ ప్రకటనలు ఏ ప్రభుత్వం, ఏ ప్రజల నుద్దేశించి ప్రకటించిందో తెలిసికోలేక సతమతమయ్యాడు ధాన్యం పండించినవారికి రేషను కార్డుల నిచ్చిన గ్రామాధికార్లు అక్రమ వ్యాపారాన్నీ, తిండి దొంగల్నీ ప్రోత్సహిస్తున్నవారి లెఖ్ఖకు రారేమో నని భావించాడు గ్రామంలో ప్రజలు తిండి గింజలు లభ్యమవక బాధపడేసమయంలో అధిక లాభవాంఛతో బియ్యం మరో చోటికి తరలిస్తున్నా - సూరయ్య భూమి దున్నే రైతవడంవల్ల దొంగవ్యాపారి కాదేమో నని అనుమానించాడు ఆ తరలింపు చట్ట విరుద్ధమని భావించినా, ఆకలితో అలమటిస్తున్న క్రింది తరగతివ్యక్తులు ఫిర్యాదు చేసి

టెలిగ్రాం అడ్రసు
Crossword

రు. 42,000

రిజిష్టరు
నెం 4672.

అన్ని సరియైన 30 బహుమతులకు పంచిపెట్టబడును

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి -

అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు	1400 లు
మొదటి రెండు వరసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు	200 లు
మొదటి ఒకవరస సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు	30 లు
ఏ ఒక వరసైనా సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు	15 లు

మొత్తం 70 కు

గతపోటీ ఫలితం

10	14	25	21
19	23	12	16
17	13	22	18
24	20	11	15

ఇచ్చట చూపిన చదరంలో 11 నుండి 26 వరకు అంకెలు వాడినిలువుగ గాని, అడ్డముగ గాని, అయిమూలలుగ గాని ఎటు కూడినను మొత్తం 74 వచ్చునట్లు చేయవలెను ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

ఆఖరు పోస్టింగు తేది 21-7-51 ఫలితము 31-7-51

ప్రవేశరుసుము ఒక ఎంట్రి రు 1/-,
4 ఎంట్రీలు రు 3/-లు 8 ఎంట్రీలు రు 5/-లు

రూల్సు: పై రేటువంతున రుసుముతో సాదా కాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును రుసుము మణి ఆర్డరుద్వారా గాని యిండియన్ పోస్టల్ ఆర్డరుద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారా గాని పంపవలెను ఎంట్రీలు రిజిస్టరు కవరులో పంపితే మంచిది ఢిల్లీలో ఒక సుప్రసిద్ధ బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషను సమానంగావున్న సొల్యూషనే సరియైనదిగా యెంచబడును సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి పై బహుమతి మొత్తము మాకు చేరిన అంతా సరైన సొల్యూషనుల సంఖ్యను బట్టి మారును ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి బిళ్ళ అంటించిన కవరు పంపవలెను ఆర్గనైజరు తీర్పు ఖాయముగాను న్యాయబద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి

Redfort Trading Co, (43) Regd Post Box 1337, Katra Neel, DELHI

వుండడంచేత వారు ప్రభుత్వ ముద్దేశించిన ప్రజలు కారేమో ననీ - అథవా వారు ప్రజలని వుద్దేశింపబడ్డవారు బండ్లను నిరోధించిన కారణంగా ప్రభుత్వం దృష్టిలో ఆ చర్య సహాకారం క్రిందకు రాదేమో ననీ తలపోసి-

పరస్పర విరుద్ధ భావాలతో మునిగిపోయాడు రామరాజ్యంలో సామాన్య పౌరుడుగా జీవించివుండడంకంటె, దుర్భర పరిస్థితి మరొకటి లేదని దీర్ఘనిశ్వాసం వదలుటకన్న గత్యంతర మూహించలేక మథనపడ్డాడు కొద్దో గొప్పో ధనవంతుడుగా చెలామణీ అవుతున్న తన ప్రోత్సాహంతో హరిజనులు సూరయ్య యింట్లోపడి ధాన్యం దొంగిలించారనడంవల్ల ఆ లక్ష్మీదేవిముఖం చూసి తన సంజాయిషీ విన్న పోలీసువారా ఆరోపణను విశ్వసించలేకపోయారు కాని లేకుంటే తానూ తనమీద ఆశలు పెట్టుకునివున్న హరిజనులూ ఈపాటికి ప్రభుత్వం వారి అతిథులుగా వుండవలసివచ్చే దనే విషయం గుర్తుకు వచ్చి భారంగా నిట్టూర్చాడు వీరాస్వామి గాయం మానక కూలికి వెళ్ళలేని స్థితిలో వుండడంచేతా - రైతులు బహిష్కరించిన కారణంగా పద్దాలుకు కూలిపని దొరకని కారణంచేతా వాళ్ళ మనుగడ హృదయవిదారకంగానూ, ఎంతో శోచనీయంగానూ పరిణమించడం తలపుకువచ్చి రామేశం కళ్లు చెమ్మగిలాయి తమకు జరిగిన అన్యాయానికి హరిజనులు వారం వారం యిస్తున్న అర్జీలు విచారింపబడుతాయని ఆశించడం మరీచికలను చూసి మంచినీటి సెలవులుగా భ్రమించడంవంటిదే నని ధృవపరచుకున్నాడు.

5

ఎన్ని దినాలు గతించినా తానిచ్చిన రిపోర్టు ననుసరించి పోలీసులు రామేశంనూ అయిదారుగురు హరిజనులనూ బధించక పోవడంచేత సూరయ్య వెంకటపతి సలహామీద మేజస్ట్రేటు ఎదుట కేసు పెట్టాడు

ఈ సంగతి తెలిసికొన్న రామేశం, వీరాస్వామిని కొట్టినందుకు తానవలంబించగల్గిన ఆఖరి చర్యగా సూరయ్యమీదా అతనితో సహకరిస్తూ హరిజనులను బాధిస్తున్న వెంకటపతిమీదా వీరాస్వామిచేత ఛార్జీ యిప్పించాడు

రెండు సంవత్సరాలు వాయిదాలతోనే గతించాయి చిట్టచివరకు మేజస్ట్రేటు దయతలచినందువల్ల రెండు కేసులూ విచారణ ప్రారంభమయాయి ఇరుపక్షాల న్యాయవాదులూ వాదోపవాదాలు చేశారు

గ్రామంలో నలుగు రయిదుగురు వ్యక్తులు ఆహారశాఖోద్యోగి ఎదుట యిచ్చినట్టున్న సాక్ష్యమూ, దానిపై ఆహారశాఖోద్యోగి వ్రాసిన రిపోర్టూగల రికార్డును వెంకటపతి తమ కేసును బలపరిచే సాక్ష్యాలుగా మేజస్ట్రేటు ఎదుట ప్రదర్శింపజేశాడు

రామేశం తెల్లబోయాడు గతించిన యిరువైయారు మాసాల్లోనూ ఒక్కసారి కూడ గ్రామంలోకి వచ్చి వుండడంగాని విచారణ చేసి వుండడంగాని యెరగని ఆహారశాఖోద్యోగి ఆ సాక్షుల నెక్కడ ఏవిధంగా విచారించి హరిజనులిచ్చిన ఫిర్యాదు సర్వాబద్ధమని నిర్ణయించి రిపోర్టు వ్రాయగలిగాడో అర్థం చేసుకోలేక నిశ్చేష్టితు డయాడు.

ఆహార శాఖాధికారి రిపోర్టు వీరాస్వామి యిచ్చిన ఛార్జీ అసత్యమని రుజావు చేస్తున్నదనీ, తన ఛార్జీని బలపరచే సాక్ష్యం వీరాస్వామి చూపలేకపోయాడని తను అభిప్రాయపడుతున్నాననీ - సూరయ్య పెట్టినకేసును బలపరచేందుకు కావలసినంత సాక్ష్యమున్నదని నమ్ముతూ ఆ కేసులో ముద్దాయిలయిన రామేశం, వీరాస్వామి, నాగన్న, వెంకటేశు, అంకాలు, అప్పలు, రాములు గార్లకు ఒక్కొక్కరికీ మూడు నెలల కఠినశిక్ష విధిస్తున్నాననీ న్యాయమూర్తి తీర్పు నిచ్చాడు

శిక్షితులు పోలీసులతో కోర్టుగుమ్మం దాటబోతూంటే— ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనం, అవినీతి ప్రవర్తన నశింపుజేసేందుకు ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకుంటున్నది, గతనెలలో ముగ్గురు రివెన్యూయినస్పెక్టర్ల బంట్రోతులూ, నల్గురు సబురిజష్ట్రారు ఆఫీసుసేవకులూ, ఒక పోలీసు కానిస్టేబులూ లంచగొండి నేరంక్రింద విచారింపబడి నౌకరీనుంచి భర్తరఫు చేయబడ్డారు"—అంటూ ఒకాయన పెద్దకంఠంతో చదువుతున్న దినపత్రికలోని వార్తను విన్న రామేశం "రామరాజ్యం!-" అన్నాడు ఎండిపోయిన కంఠస్వరంతో"

★

సినిమా

(23-వ పేజీ తరువాయి)

టమూ సాధారణంగా జరగదు. హాలీవుడ్ లో గొప్ప డైరెక్టర్లందరూ, ప్రొడ్యూసర్లు కూడానూ అందులో కొద్దిమంది తమ స్క్రిప్టు తామే రాసుకుంటారు మన దేశంలోకూడా ఇటువంటి ఏర్పాటున్నది. నితిన్‌బోస్ డైరెక్టరు, కామెరామాన్, స్క్రిప్టురైటరు

మన సినిమా చిత్రాల భావిఅభివృద్ధి సర్వతోముఖమైన నైపుణ్యంగల వారిపై ఆధారపడి ఉన్నది ఇటువంటివారే ఇక ముందు సినిమా చిత్రనిర్మాణాన్ని నడుపుతారు లేదా, ఒక ప్రొడ్యూసరు కొక డైరెక్టరూ, ఒక డైరుక్టరు కొక స్క్రిప్టు రైటరూ ఖాయమైపోయి చిత్రనిర్మాణం సాగించాలి అంతేగాని కొంతకాలం కిందట కిరాయి నాటకాల వతుగా కొంతమంది పేరున్న నటులనూ, ఒక పేరున్న డైరెక్టరునూ, ఒక పేరున్న స్క్రిప్టు రైటర్నూ చేర్చి గొప్ప చిత్రాలు తీసే ఆశలేదు

సినిమా చిత్రనిర్మాణంలో ఒక క్రమాభ్యుదయం కనపడాలంటే చిత్రనిర్మాణానికి గాను పాటుపడే నిపుణులలో ఐక్యతే గాక వారిమధ్య సమలక్ష్యాలుకూడా ఏర్పడాలి సినిమాకళకు వారు ముందుగానే కొన్ని ఆశయాలు తమలో తాము నిర్ణయించుకుని వాటికొరకు కలిసి పనిచెయ్యాలి ఎవడిమటుకు వాడు తన జీతభత్యాలను గురించే, తన లాభంగురించే ఆలోచిస్తున్నప్పటికీ పరిశ్రమ ముందరికి పోతుందనుకునే, ఆశ ఇతర పరిశ్రమలలో ఉండవచ్చుగాని సినిమాలో లేదు ఇతర పరిశ్రమలకూ సినిమాపరిశ్రమకూ గల ముఖ్యభేదాలలో ఇదికూడా ఒకటి

★

తెలుగు మెఱుగులు

గ్రంథకర్త

వేటూరి ప్రభాకరశాస్త్రి

వెల రు. 2-0-0

తపాలా ఖర్చులు 0-8 0

మేనేజరు-ఆంధ్రగ్రంథమాల,

నెం 7, తంబుచెట్టి వీధి, మదరాసు-1